సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను మా ప్రతినిధి ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
91829 05602
నంబర్‌లో సంప్రదించండి

క్లుప్తంగా

లలితా పీఠంలో విశేష హోమాలు

సీతంపేట: బహుళ అష్టమి సందర్భంగా అక్కయ్యపాలెం లలితానగర్‌లోని శ్రీలలితా పీఠంలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు చండీ హోమం నిర్వహించనున్నట్లు పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు. మాస శివరాత్రి సందర్భంగా 19వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు కాళీ కాల భైరవులకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం జరుగుతుందన్నారు. అమావాస్య సందర్భంగా 21వ తేదీ ఉదయం శ్రీప్రత్యంగిర భద్రకాళి హోమం నిర్వహిస్తామని, పాల్గొన దలచిన వారు 98492 86779 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

రైల్వేస్టేషన్‌లో 4.5 కిలోల గంజాయి స్వాధీనం

తాటిచెట్లపాలెం: విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో సోమవారం గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. గవర్నమెంట్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాలిలా.. జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో జీఆర్పీ ఎస్‌ఐ కె.టి.ఆర్. లక్ష్మి, ఆర్పీఎఫ్ ఎస్‌ఐ పి.ఆర్.బిషోయిలు తమ సిబ్బందితో కలిసి విశాఖ రైల్వే స్టేషన్‌లోనిపలు ప్లాట్‌ఫారాల్లో తనిఖీలు నిర్వహించారు. ఉత్తర ప్రదేశ్ అలీగఢ్ జిల్లాకు చెందిన జగవీర్‌సింగ్ విశాఖ రైల్వే స్టేషన్ మీదుగా అక్రమంగా గంజాయిని రవాణా చేస్తుండటాన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. రూ.22,500 విలువైన 4.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచారు.

కేజీహెచ్‌లో ఫుట్ స్కానింగ్ ప్రారంభం



అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి

మహారాణిపేట: ఫుట్ స్కానింగ్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి అన్నారు. సోమవారం కేజీహెచ్ ఆర్థోపెడిక్ ఓపీలో ఏపీ మెడిటెక్ జోన్ సహకారంతో వైద్యులకు, పోస్ట్-గ్రాడ్యుయేట్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాణి మాట్లాడుతూ, పాదంలో బరువు ఎలా సమతుల్యంగా ఉందో దీని ద్వారా తెలుస్తుందన్నారు. ఈ సౌకర్యం ఇంతవరకు హైదరాబాద్‌లో మాత్రమే ఉందని, కానీ నేటి నుంచి విశాఖలో కూడా ఈ సౌకర్యం లభిస్తుందన్నారు. ఏపీ మెడిటెక్ జోన్ ద్వారా ఆర్టిఫిషియల్ లింబ్ సెంటర్ ద్వారా ఈ అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. కేజీహెచ్ ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ ఎం. చంద్రశేఖరం నాయుడు, ఆంధ్రా మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. మన్మథరావు, పిల్లల విభాగాధిపతి డాక్టర్ బీ.ఎస్. చక్రవర్తి, ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.వి. సుబ్రహ్మణ్యం, ఇతర విభాగాల వైద్యులు, పీజీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలందించాలి



హెల్త్ సెంటర్ సిబ్బందితో మాట్లాడుతున్న ఏయూ వీసీ రాజశేఖర్

మద్దిలపాలెం: ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థుల కు మెరుగైన వైద్య సేవలు కల్పించే విధంగా వైద్య సిబ్బంది పనిచేయాలని వీసీ ఆచార్య జి.పి.రాజశేఖ ర్ సూచించారు. ఏయూ డిస్పెన్సరీని సోమ వారం ఆయన సందర్శించారు. నూతనంగా నియమితులైన వైద్య, ఫార్మసీ, నర్సింగ్ సిబ్బందితో మాట్లాడి దిశానిర్దేశం చేశారు. ప్రతీ విద్యార్థికి అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందించాలని సూచించారు. హెల్త్ సెంటర్‌లో ఉన్న వసతులు, అంది స్తున్న సేవలు పరిశీలించారు. సాధారణ వైద్యులతోపాటు ముగ్గురు స్పెషలిస్టు వైద్యులు సేవలు అందించడానికి అందుబాటులో ఉన్నట్లు ఆస్పత్రి పర్యవేక్షణాధికారి డాక్టర్ రామేశ్వర తెలిపారు. ఏయూ వైద్యశాలలో అందుబాటులో ఉన్న ఔషధాలను వీసీ పరిశీలించారు. అదనంగా ఏమి అవసరమైనా తెలియజేయాలని, వాటిని కోనుగోలుచేసి అందుబాటులో ఉంచాలని సూచించారు. దివ్యాంగులు సైతం సులభంగా వచ్చేవిధంగా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఏయూ మహిళా హాస్టళ్లలో వైద్యులను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ కె.రాంబాబు, డాక్టర్.రామేశ్వర మూర్తి, ఆచార్య శర్మ, ఆచార్య ఈశ్వరకుమార్, ఆచార్య సుభాషిణి, అధికారులు పాల్గొన్నారు.



- చంద్రబాబు, లోకేష్‌ల డైరెక్షన్‌లోనే నకిలీ మద్యం వ్యవహారం
- తక్షణం సీబీఐ విచారణ జరిపించాలి
- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బెల్ట్ షాపులను తొలగించాలి
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు డిమాండ్
- మాధవధార ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన

కూటమి కల్తీ మద్యానికి జనం బలి



నారా వారి నకిలీ మద్యం అరికట్టాలని బిర్లా జంక్షన్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నినదిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు, పార్టీ నాయకులు

తాటిచెట్లపాలెం: రాష్ట్రంలో జరుగుతున్న నకిలీ మద్యం విక్రయాలపై తక్షణం సీబీఐ విచారణ జరిపించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఉత్తర నమన్వయకర్త కె.కె.రాజు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు హరిస్తున్నటువంటి పరిస్థితుల్లో.. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం కె.కె.రాజు ఆధ్వర్యంలో నిరసన, భారీ ర్యాలీ నిర్వహించారు. నారా వారి నకిలీ మద్యం అరికట్టాలని జాతీయ రహదారి బిర్లా జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిర్లా జంక్షన్ నుంచి మాధవధారలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ మహేష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీడీపీ ఆధ్వర్యంలో నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమగా తయారు చేశారన్నారు. మద్యపాన ప్రియుల ఆరోగ్యానికి తూట్లు పొడిచేలా మంచినీటి కంటే ఎక్కువగా మద్యాన్ని ఏరులై పారించే విధంగా రాష్ట్రంలో మద్యం పాలసీని తీసుకొచ్చారని మండిపడ్డారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మద్యం పాలసీ పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వ రంగంలో అబ్కారీ శాఖను కొనసాగించి, దఫదఫాలుగా మద్యం షాపులను నియంత్రించేలా చర్యలు తీసుకున్నారన్నారు.



ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న కె.కె.రాజు, కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేష్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు, పార్టీ నాయకులు

టీడీపీ నేతల కనుసన్నల్లోనే..

కూటమి ప్రభుత్వంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ డైరెక్షన్‌లోనే నకిలీ మద్యం వ్యవహారం నడుస్తోందని కె.కె.రాజు ఆరోపించారు. టీడీపీ నేతల కనుసన్నల్లోనే వారికి అత్యంత సన్నిహితుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో నకిలీ మద్యం తయారు చేసేలా అవకాశం కల్పించారన్నారు. సీఎం చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే నకిలీ మద్యం కేసును సీబీఐతో విచారణ చేయించాలని, నిందితులను వెంటనే అరెస్టు చేసి, రాష్ట్రంలో 75 వేలకు పైగా ఉన్న బెల్ట్ షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సాడి పద్మారెడ్డి, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, కె.వి.ఎన్.శశికళ, రాష్ట్ర ఎస్ఈసీ మెంబర్లు సతీష్‌వర్మ, పీలా వెంకటలక్ష్మి, అనుబంధ విభాగం జోనల్ ప్రెసిడెంట్లు అంబటి శైలేష్, ఎం.సునీల్‌కుమార్, జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు పేడాడ రమణికుమారి, నీలి రవి, కర్రి రామారెడ్డి, వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, బొడ్డేటి కిరణ్, భీశెట్టి ప్రసాద్, హబీబ్, బలిరెడ్డి గోవింద్, కె.సుకుమార్, ఐ.రవికుమార్, వేణు, రాష్ట్ర అనుబంధ విభాగం నాయకులు పి.ఈశ్వరి, పైడి శ్రీను, సబ్బవరపు శ్రీను, మాజీ కార్పొరేటర్లు జి.వి.రమణి, దల్లి రామకృష్ణరెడ్డి, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు పప్పల సునీత, రాఘవులు, బద్రి, పి.అప్పారావు మాస్టర్, షేక్ బాబ్జీ, హరి పట్నాయక్, ముప్పల సంతోష్, రత్నం, సొండి సురేష్, బిలాల్, లక్ష్మణ్, బాద శ్రీను, కొట్యాడ సూర్య, జిల్లా కమిటీ నాయకులు బోగవిల్లి, రాజాం రాజు, జక్కపూడి సత్యనారాయణ, చిరంజీవి, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, తిరుమలరావు, పద్మాశేఖర్, హనుమంతు, కె.చిన్న, మహేష్‌బాబు, రమణమ్మ, మహదాస్యం గోపి, బొట్ట రాజు, బంగారి సురేష్, డిల్లీరావు, దమయంతి, కరుణ, మౌనిక, శివప్రసాద్, రాధాకృష్ణ, వల్లి, సీతాకుమారి, శ్రీను, దివాకర్‌రెడ్డి, సోమన్న, కడితి రమేష్, శ్యామ్, సరస, ఎం.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

డాబాగార్డెన్స్: బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారికి మంగళవారం 108 స్వర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించనున్నారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు జరిగే ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.1,116 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలి. భక్తులు యూనియన్ బ్యాంక్ అకౌంట్ నంబర్ 060810011006681 టౌన్ కొత్తరోడ్డు బ్రాంచ్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081కు ఆన్‌లైన్ పేమెంట్ చేసి, పేరు, గోత్రం తెలిపితే వారి పేరిట పూజ చేస్తారు. వివరాలకు 0891–2711725, 2566514 నంబర్లలో సంప్రదించాలి.

పెండింగ్ జీతాలు చెల్లించాలని ఆర్పీల నిరసన



కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్పీలు

మహారాణిపేట: జీవీఎంసీ పరిధిలో పనిచేస్తున్న ఆర్పీలకు బకాయి జీతాలు చెల్లించాలని కోరుతూ ఏపీ మెప్మా ఆర్పీ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. జీవీఎంసీ పరిధిలో పనిచేస్తున్న 1,025 మంది ఆర్పీలకు పెండింగ్ జీతాలను చెల్లించాలని సంఘ గౌరవ అధ్యక్షురాలు పి.మణి కోరారు. జీవీఎంసీలో చేపట్టే ప్రతి పనిలో తాము ఎంతో కష్టపడుతున్నా.. సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కె.లక్ష్మి, సిహెచ్.ఝాన్సీ, ఎస్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీజేఐపై దాడిని ఖండిస్తూ నల్లజెండాలతో నిరసన



కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న మాదిగ పోరాట సమితి నాయకులు

మహారాణిపేట: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడికి నిరసనగా మాదిగ పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఎమ్మార్‌పీఎస్ అధ్యక్షుడు అంజూరి దీపక్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కింతాడ రాజశేఖర్ మాదిగ పర్యవేక్షణలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. దళితుల ఆత్మగౌరవం – రాజ్యాంగ రక్షణ కోసం నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా దీపక్ మాదిగ మాట్లాడుతూ సీజేఐపై దాడికి పాల్పడిన వ్యక్తిపై తక్షణం కేసు నమోదు చేయాలన్నారు. రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాదిగ రాష్ట్ర రెల్లి సంఘం ఉపాధ్యక్షుడు పొడుగు కుమార్, నేషనల్ బాడీబిల్డింగ్ అధ్యక్షులు రాజారావు మాదిగ, కోరపల్లి నూకరాజు మాదిగ, బొడ్డు కిరణ్, పెట్లి ఈశ్వరరావు, రాజు, సిహెచ్.మంగ తదితరులు పాల్గొన్నారు.

బీవీకే విద్యార్థులకు పతకాల పంట



పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులతో బీవీకే విద్యా సంస్థల ప్రతినిధులు

సీతంపేట: విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యానికి అవసరమైన క్రీడలపై శ్రద్ధ చూపిస్తున్నామని బీవీకే విద్యా సంస్థల కార్యదర్శి వి.రామ సత్యనారాయణ తెలిపారు. భారతీయ విద్యా కేంద్రం 2025–26 సంవత్సరానికి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ క్షేత్ర, విద్యా భారతి రాష్ట్రీయ ఖేల్ కూద్‌లో వివిధ అంశాల్లో పతకాలు సాధించిన విద్యార్థుల అభినందన సభ సోమవారం ద్వారకానగర్ బీవీకే కళాశాలలో జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ తమ విద్యా సంస్థల విద్యార్థులు స్కేటింగ్‌లో 1, బాక్సింగ్‌లో 12, అథ్లెటిక్స్‌లో 11, బాస్కెట్‌బాల్‌లో 24, బ్యాడ్మింటన్‌లో 5 మొత్తం 53 పతకాలు సాధించారని వెల్లడించారు. వీటిలో క్షేత్ర స్థాయిలో 12 బంగారు పతకాలు, 7 కాంస్య పతకాలు, 10 రజత పతకాలు, రాష్ట్ర స్థాయి ఖేల్ కూద్‌లో 7 బంగారు పతకాలు, 4 రజత పతకాలు ఉన్నాయన్నారు. ఈ పోటీల్లో క్షేత్ర స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్ఐ)లో పాల్గొంటారని తెలిపారు. బాక్సింగ్‌లో బంగారు పతకాలు సాధించిన డి.అమృత, బి.భార్గవి, సిహెచ్.రవీంద్ర, జి.భానుప్రకాష్, ఆర్.భాస్కర్, ఎన్.రామచరణ్, ఎస్.జీవన్ చరణ్ తేజ్ ఎస్‌జీఎఫ్ఐ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా పోటీల విజేతలను బీవీకే విద్యా సంస్థల డైరెక్టర్లు బుద్ధా లక్ష్మీనారాయణ(నాని), సుహాస్, బీవీకే కళాశాల ప్రిన్సిపాళ్లు పి.రత్నశేఖర్, రమా ఆచంట, ఈవో ఏవీఎస్ ఆచార్యులు, పీడీలు కొణతాల రామకృష్ణ, చక్రవర్తి, చక్రిధర్ తదితరులు అభినందించారు.

సీపీఆర్‌పై అందరికీ అవగాహన అవసరం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న నర్సులు

మహారాణిపేట: కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్)పై అవగాహన పెంచడంతోపాటు శిక్షణ కార్యక్రమం సోమవారం కేజీహెచ్‌లో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాణి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సీపీఆర్‌పై అందరికీ అవగాహన అవసరమన్నారు. తెలియని వారికి కూడా దీనిపై శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈనెల 16న బీచ్ రోడ్డులో సీపీఆర్ అవేర్‌నెస్ వాక్‌ను కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి మాట్లాడుతూ, గుండెనొప్పితో అపస్మారక స్థితిలో ఉన్నవారికి సీపీఆర్ చేయవచ్చునన్నారు. ఈ అవగాహన కార్యక్రమం నేటి నుంచి ఈనెల 17 వరకు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని ఆస్పత్రుల్లో ఈ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ఎనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ కె. శ్రీలక్ష్మి, ట్రామా ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ వీఎస్ఎన్ మూర్తి, ఎమర్జెన్సీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నవీన్, స్కిల్ ల్యాబ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె. అపరంజి, స్కిల్ ల్యాబ్ కోఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలను కాపాడుకుందాం



46వ వార్డులో కోటి సంతకాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న కటుమూరి సతీష్, పార్టీ నాయకులు



49వ వార్డులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న అల్లు శంకరరావు, పార్టీ నాయకులు

కంచరపాలెం: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ తలపెట్టిన 'కోటి సంతకాల ప్రజా ఉద్యమం' పోస్టర్‌ను జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ 46వ వార్డు అధ్యక్షుడు బలిరెడ్డి గోవిందరాజు ఆధ్వర్యంలో సోమవారం తాటిచెట్లపాలెం శాంతినగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో చేపడుతున్న కోటి సంతకాల కార్యక్రమంపై ప్రజలను కార్యకర్తలు చైతన్యపరచాలన్నారు. వైద్య కళాశాలలను కాపాడుకునేందుకు కూటమి ప్రభుత్వ కుటిల బుద్ధిని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యకర్తలకు కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ కో–ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, కె.చిన్నా, దూది నర్సింగరావు, సీతయ్యరెడ్డి, ఎన్.ఈశ్వరరావు, ఎస్.కృష్ణ, కె.శ్రీను, కె.ఈశ్వరరావు, బి.రాజు, ఎస్.రామారావు, జి.అప్పారావు, జి.అనిల్, అప్పలరెడ్డి, విజయలక్ష్మి, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

మురళీనగర్: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వైఎస్సార్‌సీపీ అడ్డుకుంటుందని జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు అన్నారు. వార్డు క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ వైద్యం దూరమవుతుందన్నారు. వీటిని ప్రైవేటీకరిస్తే వైద్య విద్య కేవలం కొందరికే పరిమితమైపోతుందని వివరించారు. ఈ అన్యాయాన్ని నిలదీయడానికి, మన భవిష్యత్తును కాపాడుకోవడానికి, వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు అయినింటి రవికుమార్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి రొంగలి చంద్రమౌళి, జిల్లా విద్యార్థి విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ పల్లా చైతన్య, వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



24వ వార్డులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సాడి పద్మారెడ్డి, పార్టీ శ్రేణులు



42వ వార్డులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న భీశెట్టి ప్రసాద్, పార్టీ శ్రేణులు

కోటి సంతకాల పోస్టర్ ఆవిష్కరణ

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 24వ వార్డులో కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్‌ను స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు, యూత్, వార్డు సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

- 42వ వార్డు చాకలిపేటలోని సామాజిక భవనంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్‌ను వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు భీశెట్టి ప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూత్ వార్డు సీనియర్ నాయకులు, మహిళలు, కార్తకర్యలు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి



సినీ గీతం ఆలపిస్తున్న గాయనీ గాయకులు

సీతంపేట: పెంటకోట అప్పారావు, నాగయ్యమ్మ మెమోరియల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో గుణశ్రీ గోల్డెన్ మెలోడీస్ పేరిట ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది. గాయనీ గాయకులు రైల్వే రమణ, కోమలి, విశ్వప్రసాద్, రాధా చిత్ర, స్వామి, కె.ఎస్.ఎస్.శాస్త్రి, లక్ష్మీప్రసన్న, అప్పలరాజు, ఎమ్మెస్ మాధవ్, ఎస్.ఎన్.రావు, జ్యోతి, వైజాగ్ ప్రసాద్, బి.శివరావు, వి.వెంకటేశ్వరరావు సినీ గీతాలు ఆలపించి ఆహుతులను ఉర్రూతలూగించారు.


హాస్టల్ విద్యార్థుల సమస్యలపై వినతి



డీఆర్వోకు వినతిపత్రం అందిస్తున్న ఏఐడీఎస్‌వో నాయకులు

మహారాణిపేట: ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్(ఏఐడీఎస్‌వో) విశాఖ నగర అధ్యక్షుడు కె.అభిలాష్ కోరారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం డీఆర్వోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్లలో నెలకొన్న దారుణమైన పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు, పరిశుభ్రమైన తాగునీరు లేకపోవడం, కనీస మరుగుదొడ్ల సౌకర్యం లేమి వంటివి విద్యార్థుల ఆరోగ్యాన్ని, భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయన్నారు. ఉపాధ్యక్షుడు బి.సంతోష్‌కుమార్ మాట్లాడుతూ అనేక బీసీ హాస్టళ్లకు ఇప్పటికీ సొంత భవనాలు లేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ముఖ్యంగా మాధవధార ఎస్టీ హాస్టల్‌లో ఏడాదిగా నీటి సమస్యను పట్టించుకోకపోవడం, కంచరపాలెం కప్పరాడ ఎస్టీ హాస్టల్‌లో టాయిలెట్లకు తలుపులు, నిరంతర నీటి సరఫరా లేకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రాణ రక్షణకు సీపీఆర్ ఉపయోగకరం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చి

ఏయూ క్యాంపస్ : గుండె ఆగినపుడు మెదడు, ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్త ప్రసరణ మెరుగుపరచడానికి, ప్రాణాలు రక్షించేందుకు కార్డియోపల్మనరీ రిసిటేషన్ (సీపీఆర్) ఉపయోగపడుతుందని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి సూచించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన వారోత్సవాన్ని సోమవారం ఉదయం బీచ్‌రోడ్డులోని కాళీమాత ఆలయం వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబులెన్స్‌లలో ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డీఫిబ్రిలేటర్(ఏఈడీ) అవసరాన్ని వివరించారు. కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ సీపీఆర్‌పై పౌరులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రాణాలను రక్షించే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా సీపీఆర్ శిక్షణ ప్రాముఖ్యతను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సీపీఆర్ శిక్షకుడు రహమతుల్లా ప్రత్యక్షంగా తర్ఫీదు అందించారు. ప్రథమ చికిత్స ట్రైనర్ డాక్టర్ పి.రామారావు, రెడ్‌క్రాస్ చైర్మన్ బాల సతీష్, ఉపాధ్యక్షుడు మురళీకృష్ణ పట్నాయక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వైజాగ్ నార్త్
9010810033
Office mail : sakshiadvtvsp@gmail.com